## రాచకొండ రంగనాథశర్మ




# ఎర్రగులాబీ నేలరాలింది

"ఏం జానకిరాఁవమ్మా, అల్లుడొచ్చి సునీతను తీసుకెళ్ళడా? పెళ్ళయి ఆర్నెళ్లు దాటిందికదూ! అల్లుడిప్పుడు పట్నంలోనే ఉంటున్నాట్టగా! ఎన్నాళ్లా హోటలు మెతుకులు తింటాడుకనుక? ఆరోగ్యం పాడవదూ?" విడ్డూరంగా కళ్ళను...వాటితో ప్రతి అంగాన్నీ వీలైనంత విచిత్రంగా తిప్పుకుంటూ అడిగింది—చెరువు కెళ్తున్న సత్తెమ్మ ఖాళీ బిందె క్రింద పెడుతూ.

జానకిరాఁవమ్మ బరువుగా నిట్టూర్చింది. "ఏమో దాని రాతెలా ఉందో?

ఆయన కదలటానిక్కూడా ఓపికలేని మనిషాయె. ఆడముండా కూతుర్ని. నే నెంతకని చచ్చేది? కళ్ళముందు కుళ్ళిపో తున్న కన్నకూతుర్ని చూస్తూ కుమిలిపో తున్నా తప్ప దానికి ధైర్యం చెప్పే సాహసంకూడా నాలోలేదు. ఈ గుండె కోత కో అంతంటూ కన్పించటంలేదు" యీ మాట లంటూనే జానకిరాఁవమ్మ గారు వలవల యేడ్చేసారు.

"కలికాలం" బిందె చంకనెట్టుకుని చెరువ్వయిపు దారితీసింది సత్తెమ్మ. పుస్తకం చదువుకుంటున్న సునీతకు వీరి సంభాషణలు ములుకుల్లా తగిలాయ్... చదువుతున్న పుస్తకాన్ని ఓ మూలగా విసిరేసింది – కట్టలు త్రెంచుకొస్తున్న దుఃఖాన్ని దిగమింగ ప్రయత్నించి ఓడి పోయింది–భోరున యేడుస్తూ మంచం మీద వాలిపోయింది.

యిది సునీతకు క్రొత్తకాదు, రోజూ యెవరో ఒకరు యిదే ప్రశ్న అడుగు తారు. జానకిరాఁవమ్మగారు బాధగా యేదో సమాధానం చెబుతారు. సునీత తన దౌర్భాగ్యానికి కృంగిపోతుంది.

'తనలోనిబిడీకృతమైవున్న బాధల్ని అణుచుకున్న వ్యధను రేకెత్తించి తనను క్షోభపెడతారు యీ అమ్మలక్కలు. వారి కదే పనేమో' ననుకొనేది సునీత. తనతో వివాహమయిన రాణి, సీత హాయిగా భర్తతో కాపురాలు చేసుకోటం లేదూ? మరి తను? యిలా లోకుల నోళ్ళలో అన్యాయంగా...అనవసరంగా నలిగిపోతోంది...తను దురదృష్టవంతు రాలు...దౌర్భాగ్యురాలు...తనేం పాపం చేసిందని యింత దారుణంగా భగవం తుడు శిక్షిస్తున్నాడు తనను.

నలుగురిలా తనకూ ఆశ లుండేవి... కోరిక లుండేవి ... అవన్నీ పొరల పొరల క్రింద...అట్టడుగున...అంత రాంతరాళాల్లో...హృదయ కవాటల్లో బంధింపబడి వుండేవి...

అవి స్వేచ్ఛావాయువులు పీల్చుకొ న్నాయ్ ఓ శుభముహూర్తాన...తనిప్పుడు కన్యకాదు–ఆచెరనుంచి తనుతప్పుకుంది– కాదు...భాస్కరం తప్పించాడు...పెద్ద లంతా అక్షింతలు వేశారు ... ఆశీర్వ దించారు...పిల్లలు పాపలు...మనవలు మునిమనవలు...అంటూ దీవించారు. తోటివాళ్ళు ఆ రాత్రి అనుభవాన్ని చవి చూసినవారు...ఓరగంట తనను చూస్తూ తమ చూపుల్తో తనను సిగ్గుపరిచారు– తనలోని కోర్కెలకు రెక్కలొచ్చాయ్... విదిలించుకుని ... ఒక్కసారి గాలిలో కెగిరాయ్ ... స్వర్గసౌధా ల్నందుకు న్నాయ్...గూళ్ళను వెదుకుతున్నాయ్... గూటిలో చేరకమునుపే రెక్కలు తెగి నిలువునా నేల కూలిపోయాయ్...తన లోని లోపం యేవిటి? యెందుకు తన్నింత నిర్దాక్షిణ్యంగా భగవంతుడు శిక్షిస్తు న్నాడు ... జీవితాన్ని కొన్ని పరిధుల కొరకు పెద్దలు నిర్వచించకపోతే తనింత



నేను చిన్నప్పుట్నించీ గీసేవాణ్ణి - ఎటొచ్చీ (అప్పుడు - ఏవిటా) ఆపిచ్చిగీతలూ అని కూకలేసేవారు

దారుణ దుఃఖాన్ని దాచుకుని బాధపడకుండా జీవితాన్నీ చాలించేదేమో మరి.

* * *

సునీతకు పెళ్ళయి ఆర్నెల్లు దాటిపోయింది—పెద్దల అంగీకా రాశీర్వచనాలతో మాంగల్యం తన మెడ నలంకరించింది. అగ్నిసాక్షిగా సునీత ఒకయింటి దయింది. దాంపత్య జీవితంలోని మధుర ఘట్టాల్ని తల్చుకుని మురిసిపోయింది—స్వర్గసౌధాల్లో తేలిపోతూ... సోలిపోతూ జీవితాని కంతకు మించిన ఆనందం...సంతోషం మరేదీ ఉండదనుకుంది—క్షణికసుఖం ఎంతటి మహదానందాన్ని ప్రసాదిస్తుందో—దాని ప్రభావం భవిష్యత్తుమీద యెంతటి చెరగని ముద్రను వేస్తుందో తొలినాటిరాత్రి అనుభవాలు రుజువ్ చేశాయ్...కాని అంతటి ఆనందమే క్షణికమై...చీకటే ఎదురైతే యుగాలగోడ లడ్డు నిలుస్తే? భవిష్యత్తు బంగారు కొండలు భళ్ళున బ్రద్దలయితే?? తియ్యని కలలు చెల్లాచెదరయిపోతే???

భాస్కరం ...

సునీత భర్త ...

నిద్రాణమైవున్న ఆమెలోని ఏవో

మూగ ప్రకృతిశక్తుల్ని రెచ్చగొట్టా డా తొలినాటి రాత్రి ...

తర్వాత...?

ఆ శక్తుల దావానలంలో ఆమెను మండిపొమ్మని అతను పారిపోయాడు.

ఆమె ప్రసక్తే అతని కక్కరలేక పోయింది.

ఆ శక్తు లెంత భయంకరంగానో ఆమెను వేధిస్తున్నాయ్ ... బాధిస్తున్నాయ్...

ఆమే తన జీవిత సర్వస్వమన్నాడు.

ఆమె లేనిదే బ్రతకలే నన్నాడు.

త నేంచేసినా ఆమెకోసమే నన్నాడు.

ఆమె అతని ప్రాణం...

ఆమె అతని హృదయం...

అవన్నీ తియ్యని కబుర్లు.

గాలి కెగిరే గడ్డిపోచలు

అవన్నీ ఆమెను బంధించాయ్...

బాహుబంధాల్లో యిరికించాయ్.

స్వర్గాన్ని చవిచూపించాయ్...

మాధుర్యాన్ని అందించాయ్...

రుచికర పదార్థాన్ని నోటి ముం దొక్క క్షణం ఉంచి...చూస్తూండగానే నేల పారేస్తే? మట్టిలో విసిరేస్తే?? కాల రాసేస్తే???

ఆ బాధ దుర్భరం.

ఆ వ్యధ అనంతం.

ఆ క్షోభ దారుణం.

ఆమెలో యిన్ని ఆశలు లేపక పోతే? ఇన్ని మధురానుభవాలు ఒక్కనాటి రాత్రి చవిచూపించక పోతే?

ఇంత తియ్యటి ఊహల్ని తనలో కల్గించకపోతే? యెన్నెన్నో పొరల క్రింద నిబిడీకృతమైఉన్న వాంఛల్ని రేకిత్తించకపోతే?

ఇంతబాధ ఆమెకు తెలిసేదీ కాదు. కనీసం అంతటి బాధను అనుభవించాలని ఊహించేదీ కాదు!

వివాహజీవితం అమర మనుకుంది. కాని నరక సదృశ మయింది మరుక్షణం లోనే.

ఇంతకంటె సహించరాని దేముంటుంది? ఇంతకంటె దారుణమైంది మరోటిలేదు. ఉండదు.

అయినా ఆమె భరిస్తోంది.

అమావాస్య రాత్రులకు ముందొచ్చిన పున్నమి వెన్నెలను...రాబోయే వెన్నెల రాత్రులను ఊహించుకుని.

కాని కాలమే చీకటి రాత్రుల్లో స్థంభించిపోతే?


జీవితానికి వెన్నెలనేదే ఉండదేమో నన్పిస్తుంది.

చీకటి గుయ్యారంలో బ్రతుకు రాలిపోవల్సిందేనా?

ఎందుకూ కొరగాకుండా జీవితం యిలా నాశనం కావల్సిందేనా?

"సునీతా."

ఆలోచనల్లోంచి తేరుకుని సునీత నీరసంగా మంచంమీదే లేచి కూర్చుని ఎదురుగా నున్న వ్యక్తిని చూసి క్షణం




ఠకూ సచ్చజెప్పేది. తన తల చెరిపి వేయసాగేవాడు ఒక్కోసారి. అత్తయ్య ఓపిగ్గా మళ్ళీ దువ్వేది. యిద్దర్నీ ఓ చోట కూర్చోబెట్టి ఎన్నో కథలు చెప్పేది. ఆ కథల్లో ఎంతో చక్కటి నీతి ఉండేది. వాస్తవంగా ఉండేవి. అత్తయ్య పిల్లల్నిద్దర్నీ చూస్తూ ఆనందబాష్పాలు విడిచేది_ఆమె పెంచుకున్న ఆశలు ఫలించకుండానే ఆమె కన్ను మూసింది. బావ దిగులుపడిపోయాడు ... అమ్మ నాన్నల ఓదార్పు ఏమాత్రం ఫలించలేదు. బావ తన నెప్పుడూ తెగ యేడ్పించే వాడు – తన కోపం వచ్చేది – రెండేసి రోజులు మాట్లాడేదికాదు తను...మూడో రోజు తన కేం తోచేదికాదు ... వెళ్ళి మాట్లాడేసేది 'మొండిఘటం' అను కుంటూ మనసులోనే_గతంలో ఏం జరగ నట్టుగానే మాట్లాడేవాడు బావ...

'సునీ', ఎంతకమ్మగా పిలిచేవాడు తనను – వేయి వీణెలు మీటినట్లుండే దా ధ్వని. తన తనువు పులకరించి పోయేది. ఏదో తెలియని ఆనందంతో పొంగి పోయేది. బావకు గులాబీ లంటే యిష్టం. అందులోనూ ఎర్రగులాబీ లంటే ప్రాణం. స్వయంగా పెరట్లో తనే గులాబీ అంటును తెచ్చి పాతాడు... పువ్వులు పూయించాడు...ఎన్ని పువ్వులు పూసినా సరే తన కొక్కదానికి మాత్రం

ఒకే ఒకదాన్ని యిచ్చేవాడు... మిగతా వన్నీ చెట్టునే వాడి రాలిపోయేవి...ఆ చెట్టువంక చూస్తూ గంటలు గడిపేవాడు బావ...

ఒక రోజున యిద్దరం చిన్న విష యానికి కీచులాడుకున్నాం. చిలికి చిలికి గాలివానయింది. బావ ఉక్రోషం పట్టలేక కొట్టబోయాడు ... తప్పించుకు పరుగెడుతున్న నేను కాలు తడబడి ఓ చోట పడిపోయాను. కాలి బొటున వేలు బ్రద్దలయింది. అత్తయ్యతో ఫిర్యాదు చేశాను. అత్తయ్య కా రోజు ఎక్కడ్లేని కోపం వచ్చింది. బావను కొట్టేసింది. వెంటనే బావురుమని యేడ్చేసింది. బావను కౌగలించుకుని తనను తనే తిట్టుకుంది.

తన కోపం యింకా తగ్గలేదు. బావ క్రమంగా చూసుకునే గులాబీమొక్కపీకి దూరంగా పారేసేదాకా. ఉదయం లేచి పెరట్లోకి వెళ్ళి చూశాడు బావ. గులాబీ మొక్క లేదు... అక్కడే కూర్చుని వెక్కి వెక్కి యేడ్చాడు...తన మనస్సు చివుక్కుమంది. బావ ముఖం చూడ్డానికి సిగ్గు పడింది. రెండ్రోజులపాటు బావ ఒళ్లెరుగని జ్వరంతో బాధ పడ్డాడు. జ్వరంలో ఒకే పలవరింత 'తనగులాబీ మొక్క నెవరో యెత్తుకుపోయారని'.

అత్తయ్య గుడ్లనీరు కుక్కుకుంది.

మరో గులాబీ మొక్కను తెచ్చి అదే స్థలంలో పాతా లనుకున్నాను.

అప్పటికి బావ జ్వరం తగ్గింది. మొక్కను పాతాలని తెచ్చాను. ఆ స్థానంలో మరో గులాబీ మొక్కను పాతితే మాత్రం ... నిర్వికారంగా నవ్వాడు బావ. తన మనస్సు కలుక్కు మంది. అంతేనన్పించింది...ఆ స్థానాన్ని ఆక్రమింప చేయటం నిజానికి సంభ వమైంది కాదు. బావ మరి రెండ్రోజులు బాధ పడినా తనంతట తానుగా ఆ బాధ మరిచిపోవటానికి ప్రయత్నించేవాడు.


ఆవేళ 'కోతి కొమ్మచ్చి' ఆడుకుం టూండగా బావ తన్నేదో అన్నాడు వేళా కోళంగా – అందరూ గంటలతరబడి పకపక నవ్వారు... తనకు తల తీసేసి నట్లయింది. కోపం భరించలేక పోయింది. చేతికందిన కంకర్రాయి బావమీదకు విసిరేసింది. బావ నొదు టకు తగిలింది. రక్తం చిమ్మింది. తను భయపడి పారిపోయింది.

మరో గంటకు బావ తలకట్టుతో యింటికి వచ్చాడు. నేను తలుపుచాటు నుంచే ఏం జరుగుతుందోనని భయంగా చూస్తున్నాను.

"ఆ కట్టేమిటిరా" అత్తయ్యడిగింది.

"సైకిల్మీంచి పడిపోయానమ్మా" అనేసి లోపలి కెళ్ళిపోయాడు. అత్తయ్య బాధగా గొణుక్కుంది.

తనగుండెలుమాత్రం కుదుట పడ్డాయి కాని దుఃఖం ఆగలేదు. ఆరోజు బావతో తను భోజనం చేయలేదు. బావ తినేసి




వెళ్ళిపోయాక తను తింది. భోజనం చేశాక మేడమీద గదిలో చదువుకుంటున్న బావ దగ్గరికు వెళ్ళింది బిక్కుబిక్కు మంటూ. బావకు గాయం సలుపుతూన్నట్టుంది. బాధగా తల పట్టుకునే చదువుకుంటున్నాడు. దుఃఖం పెల్లుబికింది. హృదయమంతా ద్రవించిపోయింది. "బావా" అంది బాధగా... వణుకుతున్న స్వరంతో. తలెత్తి తన ముఖంలోకి చూశాడు.

దాచుకుందామనుకున్నా దాగని దుఃఖం పెల్లుబలైంది.

బాపురుమని యేడ్చేసింది.

బావ తన నెంతగానో ఓదార్చాడు.

క్షమించమని వేడుకుంది.

"ఇదేమంత గాయమని."

యెంతో తేలిగ్గా తీసుకున్నాడు బావ. తనపట్ల బావకున్న ప్రేమానురాగాలకు యింతకంటే మరే ఋజువూ అక్కర్లేదు.

మరి కొద్దిరోజుల్లోనే అత్తయ్యా పోవటమూ ... బావ ఏదో తెలియని క్షోభతో దిగులుపడిపోడమూ ... ఉన్నట్టుండి ఓనాడు మిలటరీలో చేరడానికి వెళ్ళిపోతున్నట్టు ఉత్తరం వ్రాసిపెట్టి వెళ్ళిపోయాడు... మళ్ళీ పదేళ్ళతర్వాత యీనాడు...

'సునీతా'

ఉలిక్కిపడి మంచం మీద నుంచి లేచింది.

రాజారాం చేతిలోని వస్తువులు చూసి ఆశ్చర్యపోయింది.

"నీ పెళ్ళికి వచ్చే అదృష్టం నాకు లేకపోయింది. అయినా మించిపోయింది లేదు... యివిగో... యివి తీసుకో సునీ!"

'చీర – జాకెట్టుగుడ్డ – పసుపు... కుంకుమ... ఎర్రగులాబీపువ్వు' హృదయం కలుక్కుమంది సునీతకు, ఎర్ర గులాబీ పేరు వినగానే.

'బావా!'

యివి యివ్వడానికి కూడా నా కర్హత లేదా సునీతా.

'బావా! పుచ్చుకోవటానికి నాకే అర్హత లేదేమో!'

'నువ్వేం తప్పుచేశావని? లక్షణంగా పెళ్ళి చేసుకుని...'

'బావా!'

'ఒకింటిదాని వయ్యావు – సునీ. ఆడదానికి అంతకంటే కావల్సింది మరొకటి లేదు. ఊఁ... తీసుకో సునీతా. అత్తయ్యా... మావయ్యా... ముభావంగా పలకరించి ఊరుకుంటే – బహుశః నామీద కోపం వచ్చి ఉంటుందని అనుకున్నాను ... కాని వా రనుభవిస్తున్న ఆవేదన నా కర్థమయింది. పదేళ్ళక్రిందట వెళ్ళిపోయాను; ఫలానా చోట ఉన్నాననిగాని... తిరిగి వస్తానని గాని ఏనాడూ తెలియజేయలేదు. అమ్మపోయిన విచారం నన్ను పిచ్చివాణ్ణి చేయటంతో యిల్లు వదలి వెళ్ళిపోయాను... నేనునిజంగా మూర్ఖుణ్ణి సునీ. నామీదే ఆశపెంచుకునున్న మరికొందరు వ్యక్తులున్నారని కూడా ఆలోచించలేకపోయాను. అయినా యిప్పుడు జరిగిపోయిందాన్ని గురించి ఆలోచించి మనస్సులు పాడుచేసుకోవటం దేనికి? మావయ్య బాధ్యతగల వ్యక్తి! ఎప్పుడు జరగవల్సిన వప్పుడు జరిపించకపోతే నల్గురిలో నవ్వులపాలవుతాడు. ఆడపిల్ల తండ్రి కున్న బాధే అది సునీతా! యింటిలో వయస్సొచ్చిన పిల్ల కంటిలో నలుసుకన్నా ఎక్కువ బాధ కలిగిస్తుంది. ఆ బాధను బాధ్యతగా స్వీకరించి... వివాహం చెయ్యటం వాళ్ళ కర్తవ్యం... దాన్ని కాదనే హక్కు వారికెవ్వరికీ కూడా లేదు. అనవసరంగా వెర్రి ఆవేశంలో పడి గతాల్ని త్రవ్వుకోవటం మంచిది కాదు.'

'ఎంత మంచి హృదయాన్నిచ్చాడు బావా భగవంతుడు నీకు.' కన్నీరు తుడుచుకుంటూ అంది సునీత.

'ఊఁ పద – అత్తయ్య, మావయ్యలతో కాసేపు మాట్లాడవచ్చు.' రాజారాం దారి తీస్తుండగా సునీత అనుసరించింది.

* * *

కొన్ని మానసిక బలహీనతలు మానవుల్ని రెచ్చగొడతాయ్... దానికి పరిస్థితులు కూడా తోడయితే విచక్షణా జ్ఞానాన్నీ... వివేకాన్నీ కూడా కోల్పో

తారు మానవులు... ఆక్షణంలో ఫలానాది సమంజసమని కాని, సజావనికాని అనిపించదు. మహోన్నత శిఖరాలకు ఎగబ్రాకటం కష్టతరం. అక్కణ్ణుంచి క్రిందకు జారిపోవటం క్షణికమే! ఆత్మ ధైర్యం లేనివారు అటువంటి అగాధంలో చిక్కుకున్నా... 'విధి' అనే వింతపదార్థంలో ఏ ఒక్క అణువైనా ఊహాతీతమే!

* * *

కన్ను పొడుచుకున్నా నిద్దురరాలేదు సునీతకు. పన్నెండుగంట లయినట్టు ఫ్యాక్టరీ సైరన్ గావుకేకపెట్టింది. సునీత అదేపనిగా దొర్లుతోంది. మనస్సంతా వికలమై పోయింది. అప్రయత్నంగానే అద్దంముందు కెళ్ళి నిల్చుంది. ఒళ్ళు ఒక్కసారి బద్ధకంగా విరుచుకుంది. గుండెలమీద యవ్వనభారం మోయలేని బరువుగా తోచింది. విచ్చుకత్తుల్లాంటి కోరికలు పాముల్లా పడగలెత్తాయ్... జారిపోయిన పైటను సరిచేసుకోలేదు. తిరిగి మరోసారి ఒళ్ళు విరుచుకుంది. చిన్నగా నవ్వుకుంది. పెదాలను చేత్తో స్పృశించుకుంది. మత్తుగా కళ్ళు మూసుకుంది... కళ్ళు తెరిచింది. బరువుగా మంచంమీద కొచ్చి కూర్చుంది.

తియ్యటి అనుభవాలగతం ఆమెలోని బలహీనతల్ని రెచ్చగొడుతున్నాయ్... కోరిక లామెను దావానలంలా దహించి వేస్తున్నాయ్...

తొలినాటి అనుభవాల మాధుర్యం ఆమె నేవేవో లోకాల్లోకి యీడ్చుకు వెళ్ళిపోతున్నాయ్... దిండును గుండెల కదిమిపట్టింది. మనస్సు స్వాధీనం తప్పుతోంది. ఆలోచనలు మార్గం వెదికాయ్. పూలబాటను కునిముళ్ళబాటలో ప్రవేశించాయ్.

"బా...వా" అంది మత్తుగా... వేడిగా... బాధగా...చల్లనిగాలి వెచ్చని భావాన్ని రెచ్చగొడుతూంది.

ప్రక్కగదిలో బావ...

ఏకాంతంలో ఉన్న బావ...

తనంటే ప్రాణాల్నిచ్చే తన బావ...

బావ బాహుబంధాల్లో...

వెచ్చని ఊపిరి విడుస్తోంది సునీత.

వక్షోజా లెగిరెగిరి పడుతున్నాయ్...

శరీరం గగుర్పొడిచింది...

గుండెలు దడదడ లాడాయ్...

మంచంమీదనుంచి లేచింది. తలుపు దగ్గరకు వెళ్ళింది.

తనను తనోసారి చూసుకుంది.

పెట్టెవైపు నడిచింది.

పెట్టెతెరచి ఎర్రంచు తెల్లచీర తీసింది.

కట్టుకుంది; ఆకుపచ్చని జాకెట్టు వేసుకుంది.

స్నో రాసుకుని పౌడ రద్దుకుంది.

తిలకాన్ని తీర్చి దిద్దుకుంది.

జడలో 'ఎర్రగులాబీని' అలంకరించుకుంది.

అద్దంముందు నిల్చుని చూసుకుంది.

టేబిల్ సొరుగు తీసి రాళ్ళనెక్లెస్ మెడలో వేసుకుంది

త్రాచుపాముల్లా బుసలుకొడుతున్న కోరికలు...

భరించలేని బాధ.

గబగబ తలుపువేపు నడిచింది సునీత.

దబదబ తలుపు బాదుతున్న శబ్దం.

'సునీతా - సునీతా' తల్లికంఠం.

గతుక్కుమంది సునీత.

గడగడలాడింది.

అప్రయత్నంగానే తలుపు తీసింది.

తల్లి తనను చూసి నిశ్చేష్టురాలయింది.

చేతిలోని 'టెలిగ్రాం' అందించింది సునీతకు.

'అల్లుడు రేపు మెయిల్లో వస్తున్నాట్ట'.

సునీత హృదయం షాక్ తిన్నట్లు అయింది. ముఖం వాడిపోయింది.

తప్పుచేసిందాన్లా తలవంచుకుంది.

అర్థంకాలే దా మాతృమూర్తికి.

కూతురు అలంకరణకు అయోమయంగా చూస్తూ ఉండిపోయింది.

'అమ్మా!' అంటూ తల్లిని కౌగలించుకుంది.

తన తొందరపాటుకు మనసులోనే మథనపడింది.

'పిచ్చితల్లి' అనుకుంది మనసులోనే జానకిరామమ్మ. 'ఇంకి పోయి పడుకో అమ్మా ... ఆఁ ... బావ ... పదకొండు గంటల బండికి పట్నం వెళ్ళాడమ్మా... నిద్ర లేపడం ఎందుకని నీతో చెప్పలేదు. రేపు వచ్చేస్తా నన్నాడమ్మా.'

'బావ...వెళ్ళిపోయాడా' ఆశ్చర్యంగా అడిగింది సునీత...


'ఔనమ్మా...చాలా పొద్దయింది పడుకో' అంటూ జానకిరామమ్మ క్రిందకు వెళ్ళిపోయారు___

సునీత తన చర్యకు సిగ్గుపడింది - ఎంత ఆలోచించినా సునీతకు బావ అంత అకస్మాత్తుగా వెళ్ళిపోవటానికి కారణం అర్థం కాలేదు - లేచి ప్రక్కగదిలోకి వెళ్ళింది - లైటు వేసింది- మంచంమీద పుస్తకంక్రింద రెపరెపలాడుతున్న కాగితం... చేతిలోకి తీసుకుంది - బావ వ్రాసిన ఉత్తరం అది.

"సునీతా...

వెళ్ళిపోతున్నా నని ... అందునా ఒక్క మాటయినా నీతో చెప్పకుండా వెళ్ళిపోతున్నా నని బాధపడకు - మానవుడు స్వతహాగా బలహీనతలకు బానిస- నాలో ఎంత సంస్కారం ఉన్నా - ఏవో కొన్ని బలహీనతలు నాలోని సంస్కారాన్ని సర్వనాశనం చేస్తాయన్న భయంతో...ఆ బలహీనతలకు లొంగిపోయి పతనాన్ని కొనితెచ్చుకోవటం ఇష్టంలేక వెళ్ళిపోతున్నాను - అపార్థం చేసుకోకు...

నీ...బావ...రాజారాం."




జడలోని ఎర్రగులాబీ నేల రాలింది. బొట్లు యింకిపోయాయ్. భారంగా బావ తిరిగి వస్తాడనే నమ్మకం నడుస్తూ గగిలోకి వెళ్ళి పడుకుంది 'సునీత'లో లేదు. ఉత్తరంమీది కన్నీటి సునీత.